నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు 8





శ్రీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో..

# భక్తులపై దౌర్జన్యం

- భక్తుల నిలువ దోపిడీని ప్రశ్నించిన వారిపై గుత్తేదారుల దౌర్జన్యం
- నిద్రావస్థలో ఆలయ అధికారులు
- భక్తులకు రక్షణగా ఉండవలసిన రక్షకభటులు గుత్తేదారులకు అండగా ఉండడం వెనక అంతర్యం ఏమిటో..?

పెనుగంచిప్రోలు అక్టోబర్ 9 మేజర్ న్యూస్ : భక్తుల కోరికలను తీర్చే ఇలవేల్పుగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని భక్తులు కొనియాడుతుంటారు. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన కలియుగ దైవంగా తిరుపతమ్మ అమ్మవారికి భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకు నేందుకు శుక్ర, ఆదివారాలు బాగా వస్తూ ఉంటారు. ఆలయానికి వచ్చిన భక్తులను రుసుముల పేరుతో గుత్తేదారులు అక్రమంగా దేవాలయ అధికారులు నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలను వసూలు చేస్తూ భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్నా ఆలయ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించట పట్ల అంతర్యం ఏమిటో ఉన్నతాధికారులకే ఎరుక. దేవాలయంలో ప్రవేశించే వాహనాలకు మిగతా 2లో

## ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : జిల్లాలో సాంకేతిక పరిజ్ఞానంతో రహదారి ప్రమాదాలను నివారించుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ 2

బాణసంచా నిల్వలు, అమ్మకాలపై

## గట్టి నిఘా పెట్టండి



- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..
- లైసెన్స్ రద్దు, షాప్ సీజ్ చేసి కేసుల నమోదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2 లో

గొలుగూరి వర్షిత

## అద్భుత విజయాలు

3లో



కయాకింగ్‌లో మెడల్స్ వర్షం!

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న

## బెల్ట్ షాపులు

- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు
- ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మందు అమ్మకాలు
- మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్న మద్యం అమ్మకదారులు
- కల్తీ మద్యమే మా వ్యాపార అభివృద్ధి లక్ష్యం

వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)

### శ్రీ తిరుపతమ్మ తల్లి ఆలయంలో భక్తులపై దౌర్జన్యం

పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయించి అక్కడ పెట్టిన వాహనాలకు మాత్రమే రుసుము చెల్లించవలసి ఉన్నప్పటికీ గుత్తేదారులు మాత్రం ప్రవేశ రుసుము వినాయకుడి గుడి దగ్గర మొదలుకొని పార్కింగ్ ఫీజుల వరకు,అలాగే పొంగళ్ళు, గదులు, సెల్ ఫోను ఇతర అవసరాలకు ఉపయోగించే భక్తుల సౌకర్యాలపై గుత్తేదారులు అధికంగా వసూలు చేస్తూ ప్రశ్నించిన వారిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు భక్తులు వాపోతున్నారు. ఆలయంలో పనిచేసే పోలీసులు భక్తులకు రక్షణగా ఉండకుండా గుత్తేదారులకు వత్తాసు పలకడంతో చేసేది ఏమీ లేక భక్తులు వారు అడిగిన కాడికి ఇచ్చుకోక తప్పడం లేదు. సుదీర ప్రాంతాల నుండి భక్తులు అమ్మవారి దర్శనం కోసం నిత్యం వస్తూ ఉంటే వారి నుండి అక్రమార్కులు దౌర్జన్యాలు చేసి వారిపై మానసిక భౌతిక దాడులకు పాల్పడ్డ సందర్భాలు కోకొల్లలు. కనుక ఇప్పటికైనా దేవదాయ,పోలీస్ శాఖ అధికారులు ఆలయంలో జరుగుతున్న అక్రమ దందాలపై ప్రత్యేక విచారణ జరిపించి గుత్తేదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే భక్తులకు సరైన సౌకర్యాలు అందించి వారికి రక్షణ కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

### దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం



**విజయవాడ మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రెడ్ క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... దసరా మహోత్సవాలలో వృద్ధులకు, దివ్యాంగులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు 11 రోజులపాటు జరిగినా, లక్ష లాది భక్తులు హాజరైనా రెడ్ క్రాస్ వాలంటీర్లు అలుపెరగకుండా రాత్రింబ వళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో రెడ్ క్రాస్ పాత్ర కూడా ఉందన్నారు. ఇదే సేవాభావంతో భవిష్యత్తులో మరి న్ని ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. సమరం మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మార్గదర్శకత్వంలో అద్భుతంగా సేవలందించగలిగామని చెప్పారు. ఒక షిఫ్ట్ కు 20 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో రోజుకు 60 మంది విద్యార్థులు అమ్మవారి భక్తులకు సేవలందిం చారని చెప్పారు. కేబీఎన్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ ఫార్మసీ కళాశాలల యూత్ రెడ్ క్రాస్ విభాగాల విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్టు తెలిపారు. దసరా ఉత్సవాలే కాక రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో కూడా రెడ్ క్రాస్ బృందాలు పాల్గొంటున్నాయని తెలిపారు. రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ... నదిలో, కాలువలలో ఉన్న వ్యర్థాల తొలగింపు కోసం"వందే కృష్ణం" అనే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్టు చెప్పారు. వరద సమయంలో సేవలందించామని, పి4 కార్యక్రమంలో కూడా భాగస్వాములు అవుతున్నామని చెప్పారు. దాదాపు 270 మందికి కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఆటోలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వాలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు.

### ఈ నెల 23న జిల్లాస్థాయి యువజనోత్సవాలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** కొత్తపేట కేబీఎన్ కళాశాలలో యువజనో త్సవాలు నిర్వహించనున్నామని.. 2025, సెప్టెంబర్ 1 నాటికి 15–29 ఏళ్ల వయసుకలిగిన, జిల్లాస్థానికత ఉన్న యువత పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. వికసిత్ భారత్ జిల్లా స్థాయి – కల్చరల్ అండ్ ఇన్నోవేషన్ ట్రాక్ విభాగంలో ఫోక్ డ్యాన్స్, స్టోరీ రైటింగ్, పెయింటింగ్, పొయెట్రీ, డిక్లమేషన్, ఇన్నోవేషన్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు https://short-url.org/1gYpz లింక్ ద్వారా ఈ నెల 22లోపు పేర్లు నమోదు చేసుకోవా లని లేదా వేదిక వద్ద 23వ తేదీ ఉదయం పేర్లను నమోదు చేసుకోవచ్చన్నా రు. జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి, రాష్ట్రస్థాయి విజేతలు, జాతీయ స్థా యి పోటీలకుఅర్హత సాధిస్తారన్నారు. పూర్తి వివరాలకు 9949522694, 9032115987 కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చని జిల్లా యువజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

# ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నగరంలోని వారి చాంబర్లో రహదారి భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా జాతీయ రహదారుల్లోనే ప్రజలు మృత్యువాత పడుతున్నారన్నారు. రహదారిపై వాహనాల్లో వెళ్లేటప్పుడు వాహనచోద కులు రహదారికి ఇరువైపులా రహదారి భద్రత సూచికలు ఉన్నప్పటికీ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గూగుల్ మ్యాప్ వేసుకొని చాలామంది వాహన చోదకులు రహదారిపై వెళ్లేటప్పుడు ఎక్కడైనా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ సమీపంలోకి వచ్చినప్పుడు వారికి వెంటనే గూగుల్ మ్యాప్ లోనే సూచికలు ఉండే విధంగా గాని, లేదా టోన్ అలర్ట్ పంపడం గానీ ఏర్పాటు చేస్తే జాగ్రత్తగా వెళ్లే అవకాశం ఉందని, తద్వారా చాలా వరకు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. అంతకు మునుపు చెన్నై ఐఐటి సీనియర్ ఇంజనీర్ రాగుల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్కు వివరిస్తూ ఐరాడ్ అందించిన డేటా వివరాలను అనుసరించి ప్రమాదాలు అధికంగా జరిగే నూరు జిల్లాల లో కృష్ణా జిల్లా 75 వ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 23 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని, జిల్లాలో 2023 నుండి ఈ ఏడాది ఏప్రిల్ మాసం వరకు మొత్తం 2068 ప్రమాదాలు జరిగాయని, అందులో 734 మంది చనిపోగా 1887 మంది గాయాల పాలయ్యారన్నారు. రహదారి ప్రమాదాలను సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతోనే నివారించవచ్చన్నారు. ప్రమాదాల నివారణకు 3 యాప్లు ఉన్నాయని, వాటిలో సంజయ్ యాప్, ఫీల్డ్ పర్సెప్షన్ సర్వే యాప్, ట్రామా కేర్ ప్రిపేర్డ్నెస్ లెవెల్ యాప్లు ఉన్నాయన్నారు. వీటి నిర్వహణకు రహదారులు రవాణా హైవేల మంత్రిత్వ శాఖ నిధులు సమకూరుస్తోందన్నారు. పోలీసులు గుర్తించిన బ్లాక్ స్పాట్స్లో ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా ఆ ప్రదేశాన్ని మెరుగుపరిచి నివారణ చర్యలు తీసుకోవచ్చు కూడా సాంకేతిక సహాయంతో తెలుసుకోవచ్చన్నారు. ప్రమాదాలు జరిగే ప్రదేశాలకు సమీపంలో ఉన్న ఆసుపత్రులలో బ్లడ్ బ్యాంకు, ఐసియు పడకలు తదితర వసతులు ఏమేమి ఉన్నాయో కూడా తెలుసుకోవచ్చన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 వ తేదీన జరగనున్న జిల్లా రహదారి భద్రత సమావేశం తో పాటు భవిష్యత్తులో జరిగే అన్ని రహదారి భద్రత సమావేశాలకు చెన్నై ఇంజనీర్లు కూడా తప్పకుండా వచ్చి సాంకేతిక సహకారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో చెన్నైకి చెందిన సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్లు నవీన్ కుమార్, రాగుల్, ఐరాడ్ రోల్ అవుట్ మేనేజర్ కళ్యాణ్, రవాణా అధికారి శ్రీనివాస్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేశ్వరరావు,ఏఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

**ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు**

**ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు మందు అమ్మకాలు**

**మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్న మద్యం అమ్మకదారులు**

**కల్తీ మద్యమే మా వ్యాపార అభివృద్ధి లక్ష్యం**

**జగ్గయ్యపేట అక్టోబర్ 6 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రోజురోజుకి అన్ని వీధుల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వైన్ షాపుల్లో సిట్టింగ్లు, స్టఫ్ పర్మిషన్ లేకపోయినప్పటికీ జగ్గయ్యపేట నియోజకవర్గం లో అన్ని వైన్ షాపుల్లో భారీగా సిట్టింగ్ లను ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాక ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయాలు జరిపుతూ మందు బాబుల జేబులకు చిల్లులు పెడు తున్న వైనం నియోజకవర్గం పరిధిలో బాగా జరుగుతుంది. అదేమని ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులు. మద్యం అమ్మకదారులు సిండికేట్ గా మారి ప్రజాప్రతి నిధుల అండదండలతో స్థానిక అధికారులను వివిధ రకాలుగా ప్రలోభాలకు గురిచేసి నిబంధనలను పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక ప్రతి వీధికొక బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు అమ్మకాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. బడులు గుడులు దగ్గర విక్రయాలు జరిపితే కఠిన చర్యలు అమలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికీ స్థానిక అధికారులు మాత్రం ఆ నిబంధనలను పాటించడం లేదు. బెల్ట్ షాపుల ఏర్పాటు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరల అమ్మకాలపై స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందించక పోవడం వెనక అంతర్యం ఏమిటో.....అని జిల్లా ఉన్నతాధికారులే అర్థం చేసుకోవాలి ఈ విధంగా జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లో బెల్ట్ షాపులు అధిక ధరల విక్రయాలు జరుగుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. అంతేకాక కొన్ని వైన్ షాపుల్లో కల్తీ మందు విక్రయాలు వ్యాపార లక్ష్యం గా జరుగుతున్నాయని దీనిపై మందు బాబులకు, మందు అమ్మకదారుల మధ్య కొన్ని ఘర్షణలు కూడా జరిగినట్లు సమాచారం. కానీ అధికారులు వైన్ షాప్ యజమానులు ఇచ్చిన మామూళ్ల మత్తులో ప్రభుత్వ నిబంధనలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని, వైన్ షాప్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తున్నారని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# బాణసంచా నిల్వలు, అమ్మకాలపై గట్టి నిఘా పెట్టండి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**

**లైసెన్స్ రద్దు, షాప్ సీజ్ చేసి కేసుల నమోదు**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టిఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బాణసంచా అక్రమ నిల్వలు, అమ్మకాలపై అధికారులు నిరంతరం నిఘా నిర్వహించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 21 నా దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచ నిల్వలు, అమ్మకాల పర్యవేక్షణపై గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ నుండి రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ, మున్సిపల్, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు బాణసంచాను కొనుగోలు చేస్తారని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బాణసంచా అమ్మకం దారులు పెద్దయెత్తున అక్రమ నిల్వలు చేసే అవకాశం ఉంటుందన్నారు. బాణసంచా అక్రమ నిల్వలు అమ్మకాలు రవాణా పై సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర తనిఖీలు అనంతరం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాత్కాలిక బాణసంచ విక్రయ దుకాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ బృందాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు అవసరమైన మైదానాలను సిద్ధం చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారుల నివేదికలకు అనుగుణంగా ప్రాంతాలను గుర్తించాలన్నారు. బాణసంచ విక్రయించేందుకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేకుండా బాణసంచను నిల్వ ఉంచి, అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గతం లో జింఖానా మైదానంలో బాణసంచ విక్రయాలు నిర్వహించిన ప్రాంగణంలో భద్రతాపరమైన లోపాల వల్ల అగ్నిప్రమాదం సంభవించి, ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు రెవెన్యూ అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు.బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు కలెక్టర్ సూచించారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే విద్యుత్ అధికారులు తనిఖీలను నిర్వహించాలన్నారు. ఏకసభ్య విచారణ కమిటీ చేసిన 23 సిఫార్సులను కచ్చితంగా పాటించేలా చూడాలని ఆదేశించారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చూడాలన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని స్పష్టం చేశారు. ఒక క్లస్టర్లో 50కి మించి దుకాణాలకు అనుమతివ్వకూడదన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరిగేలా చూడాలన్నారు. అనుమతులకు మించి దుకాణం వద్ద అధిక స్టాక్ ఉంచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, డి ఆర్ ఓ ఎం లక్ష్మీ నరసింహం, డీసీపీ కేజీవీ సరిత, అగ్నిమాపక అధికారి శంకర్రావు, వీఎంసీ అగ్నిమాపక అధికారి నరేష్, ఆర్డీవో లు కె.చైతన్య,కె.మాధురి బాలకృష్ణ ల్ డీఎంహెచ్వో ఎం.సుహాసిని, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1..

**రెడ్ కార్పెట్ శుక్రవారం, అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం 5 గంటలకు మీ జీ తెలుగులో..!**

**అమరావతి, అక్టోబర్ 10, మేజర్ న్యూస్ :** నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ రెండు దశాబ్దాలుగా విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. అచంచలమైన అంకితభావంతో అలరిస్తూ ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు ఎదుగుదల కొనసాగుతూనే ఉంది. జీ తెలుగు ఉన్నతికి కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలకు ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డులను ప్రదానం చేస్తూ అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం 'వసుధైవ కుటుంబం' నేపథ్యంతో మరింత వైభవంగా జరుగనుంది. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 పార్ట్-1, రెడ్ కార్పెట్ పై బుల్లితెర తారలు, వెండితెర ప్రముఖుల సందడి అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు, ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 11, శనివారం సాయంత్రం 5 గంటలకు, మీ జీ తెలుగులో.. తప్పక చూడండి! జీ తెలుగు ఇరవై సంవత్సరాల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఈ ఏడాది జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2025 వేడుక




ఆసక్తికరంగా సాగనుంది. అక్టోబర్ 10, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ప్రసారం కానున్న రెడ్ కార్పెట్ కార్యక్రమంలో అందంగా ముస్తాబైన టాలీవుడ్ తారలు, ప్రముఖులు, బుల్లితెర నటీనటులు, ప్రత్యేక అతిథులు సందడి చేయనున్నారు. అంగరంగ వైభవంగా జరగనున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం మొదటి భాగానికి ఎనర్జిటిక్ యాంకర్స్ ప్రదీప్ మాచిరాజు-శ్రీముఖి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్నారు. ప్రదీప్ కామెడీ పంచ్లు, శ్రీముఖి ఆకట్టుకునే మాటల కలబోతతో ఈ కార్యక్రమం ఆహ్లాదభరితంగా సాగనుంది. జీ తెలుగు నటీనటులు తమ సీరియల్ కుటుంబాలతో కలిసి వేదికపైకి రావడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ప్రదీప్, శ్రీముఖి వారిని పరిచయం చేస్తూ వారు నటిస్తున్న సీరియల్స్ కథల నేపథ్యాన్ని వివరిస్తూ ప్రేక్షకులను అలరిస్తారు. అద్భుతమైన ప్రదర్శనలు, అలరించే కామెడీ పంచులతో సాగే ఈ కార్యక్రమంలో హీరో శ్రీకాంత్ కళ్లకు గంతలు కట్టుకుని తన సౌందర్యలహరిని వెతుకుతాడు. అందరు అమ్మాయిల మధ్య ఉన్న తన భార్య ఊహని కనిపెట్టి అందరినీ ఆశ్చర్యపరుస్తాడు. జీ తెలుగు సీరియల్ హీరోయిన్లు వారికి పలు బహుమతులు అందిస్తారు. అంతేకాదు, శ్రీకాంత్ 90వ దశకంలో తనతో నటించిన హీరోయిన్లు లయ, ఇంద్రజ, రాశి, లైలా, ఇతరులతో కలిసి డాన్స్ చేసి అలరిస్తారు. ప్రముఖ నటుడు అలీ, ఇంద్రజ తమ ఫేమస్ సాంగ్ 'నీ జీన్సు ప్యాంటు చూసి బుల్లెమ్మో' పాటకు మరోసారి జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేదికపై నర్తించి అందరినీ జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తారు. సీరియల్ హీరోహీరోయిన్లు చేసిన అద్భుతమైన డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు నటీనటులు చేసే భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమంలో మీ అభిమాన నటులు ఏ అవార్డు గెలుచుకున్నారో తెలుసుకోవాలంటే మిస్ అవకుండా చూడాల్సిందే.

## బి.సి,ఇ.బి.సి, కాపులకు సబ్సిడీ ఋణాల మంజూరును నిలుపుదల చేసిన ప్రభుత్వం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బీసి లకు, ఇబిసి లకు, కాపులకు ఋణాలు మంజూరు చేయాల్సిన 50% రాయితీ ఋణాలకి సంబందించిన కార్యాచరణ ప్రణాళిక అమలు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందని కృష్ణాజిల్లా వెనుకబడిన తరగతుల సేవ సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే. రాజేంద్ర బాబు లిఖిత పూర్వకంగా తెలియచేసారు. సామజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ 29/09/25 పబ్లిక్ గ్రీవెన్స్ సెల్లో కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి చేసిన ఫిర్యాదు మేరకు,బిసి కార్పొరేషన్ కార్యాలయ అధికారి సమ్మెట.నాగ వెంకటప్రసాద్ ఉయ్యూరు లో.07/10/25న విచారణ జరిపిన అనంతరం,బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఋణాల మంజూరును రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిన విషయాన్ని లిఖిత పూర్వకంగా లేఖ ద్వారా తెలియచేసారు.

**ఋణాల నిలుపుదలను ఖండించిన యు ఎఫ్ ఆర్ టి**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిఓఆర్టీ నెం.08. తేదీ - 29.01.2025ను విడుదల చెయ్యటం జరిగింది. బిసి కార్పొ రేషన్ ద్వారా రాష్ట్రములో బిసి, ఇబిసి, కాపుల రుణాల మంజూరు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 8,96,79,00,000రూపాయలు ను,ఉమ్మడి కృష్ణాజిల్లాకు 117,65 కోట్లు కేటాయించటం జరిగింది. మార్చి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా మండల పరిషత్, మునిసిపల్ కార్యాలయాలలో, ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్ధిదారులను కూడా ఎంపిక చేయడం జరిగింది. రాష్టంలో బిసిలు, కాపుల పరిస్థితి మరి దారుణంగా తయారైందని యు ఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర కో-కన్వీనర్ జంపాన శ్రీనివాస గౌడ్, కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, కృష్ణాజిల్లా కన్వీనర్ బయవరపు దుర్గాప్రసాద్, తోట్లవల్లూరు మండల కన్వీనర్ మరీదు. సాంబశివరావు, ఉయ్యూరు మండల కన్వీనర్ బొల్లా శివ పార్వతి అన్నారు.

## అరుదైన విలేకరి ప్రజాశక్తి శ్రీనివాస్‌కి ఘన నివాళి

**గన్నవరం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** ప్రజాశక్తి గన్నవరం విలేకరి శ్రీనివాస్ ప్రజల పక్షాన వార్తలు, కథనాలు రాయడంలో, పార్టీ అభివృద్ధికి కృషి చేయడంలో అరుదైన పాత్ర పోషించాడని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రజాశక్తి విలేకరి ఎన్. శ్రీనివాస్ సంస్మరణ సభ గన్నవరం పట్టణ నాయకులు సూరగాని సాంబశివరావు అధ్యక్షతన గురువారం జరిగింది. తొలుత శ్రీనివాస్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజాశక్తి వంటి ప్రజల పత్రికలో పని చేయడం ఆషామాషీ కాదని, అడ్డంకులను ఆదిగమించి పని చేసినప్పుడే ప్రజా విలేకరి కాగలుగుతాడని, శ్రీనివాస్ ఆ కోవకు చెందిన అరుదైన విలేకరి అని అన్నారు. పాత్రికేయ వృత్తి కత్తి మీద సాము లాంటిదని, మూడు దశాబ్దాల పాటు ప్రజాశక్తి ద్వారా ప్రజల వాణిని వినిపించాడన్నారు. సాధారణ కుటుంబం నుండి వచ్చి, చింతపల్లి పాపారావు భవనమే చిరునామాగా ఇటు పత్రిక పని అటు పార్టీ పని చేసి అందరి ఆధారాభిమానాలను పొందాడని అన్నారు. శ్రీనివాస్ కృషిని 'మట్టిలో మాణిక్యాన్ని వెలికి తీయడం'గా పేర్కొన వచ్చునన్నారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఎర్రజెండాను వదలకుండా చనిపోయే వరకూ కొనసాగారని అన్నారు. శ్రీనివాస్ లేని లోటు పార్టీకి తీరనిదని, ఎల్లప్పుడూ వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గన్నవరం ఎంపిపి అనగాని రవి మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ప్రజల భాగస్వామ్యంతో పనిచేసేది సిపిఎం, ప్రజాశక్తి అని, దానికి వన్నె తెచ్చిన ఘనుడు శ్రీనివాస్ అని కొనియాడారు. కమ్యూనిస్టులు బలహీనపడటం వల్ల మతోన్మాదులు బలపడుతున్నారని, సమాజ అభివృద్ధి కమ్యూనిస్టులకే సాధ్యమని అన్నారు. పార్టీకి, ప్రజాశక్తికి, శ్రీనివాస్ కుటుంబానికి తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ.. శ్రీనివాస్ ప్రజాశక్తికి వన్నె తెచ్చిన వ్యక్తి అని, జిల్లాలో అందరికీ సుపరిచితుడని, కథనాలు రాయడంలో తనకు తానే సాటి అని అన్నారు. అందరితో స్నేహభావంతో మెలిగి, అందరి మన్ననలు పొందారని, తద్వారా పార్టీకి,




ప్రజాశక్తికి మంచి పేరు తెచ్చాడని అన్నారు. అలాంటి శ్రీనివాస్ లేకపోవడం ప్రజాశక్తికి, సిపిఎంకి తీరని లోటని అన్నారు. ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి. నాథన్ మాట్లాడుతూ... ప్రజాశక్తి విలేకరిగా శ్రీనివాస్ కృషి మరువలేనిదని అన్నారు. చిరునవ్వు, చొరవ, పట్టు దల అనే మూడు ఆయుధాలతో ప్రజాశక్తిని గన్నవరం ప్రాంతానికి పరిచయం చేశారన్నారు. జిల్లాలో ప్రజాశక్తి విలేకరులకు 'ఐ కాన్' గా నిలిచిన శ్రీనివాస్ లేకపోవడం సంస్థకు పెద్ద నష్టమని, దానిని భర్తీ చేయడం కష్టంతో కూడుకున్న పని అని అన్నారు. సిపిఐ నాయకులు కొండా వీరాస్వామి మాట్లాడుతూ.. శ్రీనివాసు మృతి ఎర్రజెండాకు, ప్రజాశక్తికి తీరని లోటు అన్నారు. ఒక విషయంలో తన కుటుంబానికి జరగనున్న నష్టాన్ని సరిదిద్దడంలో శ్రీనివాస్ ఇచ్చిన సలహా మరచిపోలేనని అన్నారు. సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు,టివి లక్ష్మణస్వామి, బుద్దవరం సర్పంచి బడుగు బాలమ్మ, బాపులపాడు, ఉంగుటూరు మండలాల కార్యదర్శులు బేతా శ్రీనివాసరావు, అజ్మీర వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు యు. రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాత్రికేయులు, శ్రీనివాస్ బంధు మిత్రులు పాల్గొన్నారు.

## గొలుగూరి వర్షిత అద్భుత విజయాలు

**కయాకింగ్‌లో మెడల్స్ వర్షం!**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ఎం పబ్లిక్ స్కూల్, విజయవాడలో 9వ తరగతి చదువుతున్న గొలుగూరి వర్షిత, చిన్న వయసులోనే తన క్రీడా ప్రతిభతో అందరి మనసును గెలుచుకుంది. కయాకింగ్ క్రీడలో తన అద్భుత ప్రతిభను ప్రదర్శిస్తూ, జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ప్రస్తుతం వర్షిత, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) ఆధ్వర్యంలో భువనేశ్వర్ లోని జగత్పూర్ సాయి అకాడమీలో కఠిన శిక్షణ పొందుతోంది. ఆమెకు ఎన్ ఎస్ ఎం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయపరెడ్డి నిరంతర ప్రోత్సాహం అందిస్తూ, విజయపథంలో ముందుకు నడిపిస్తున్నారు. వర్షితకు శిక్షణ అందించిన కోచులు జాన్సన్ సార్, దిలీప్ సార్, రాజకుమార్ సార్, న్యూట్రల్ సార్, నజీజ్ మేడం అంకితభావంతో మార్గనిర్దేశం చేశారు. ఇటీవల అక్టోబర్ 6 నుండి 9 వరకు కేరళలోని అలప్పి బ్లాక్ వాటర్ సాయి అకాడమీలో జరిగిన 10వ ఇంటర్ సాయి నేషనల్ కాంపిటీషన్స్‌లో వర్షిత అద్భుత ప్రదర్శనతో ఈ క్రింది విజయాలు సాధించింది. కె1 - 200 మీటర్ల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్, కె1 - 500 మీటర్ల ఈవెంట్‌లో సిల్వర్ మెడల్, కె4 - 500 మీటర్ల ఈవెంట్‌లో బ్రాంజ్ మెడల్. ఈ అద్భుత విజయాలతో వర్షిత కుటుంబ సభ్యులు, కోచులు, ఎస్ఎస్ఎం పబ్లిక్ స్కూల్ అధ్యాపకులు, స్నేహితులు గర్వంగా అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే ప్రతిభావంతమైన అథ్లెట్‌గా వర్షిత ఎదగాలని అందరూ హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నారు.

## ఎస్వీఎల్ క్రాంతిలో అట్లతద్ది వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక ఎస్వీఎల్ క్రాంతి డిగ్రీ కళాశాలలో అట్లతద్ది వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. క్రాంతి విద్యాసంస్థల చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోడలు సాయి సుప్రియ, ఎంపీపీ తుంగల సుమతి, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, విద్యార్థినులతో కలిసి ఉయ్యాల ఊగి, విద్యార్థినులను ఉత్సాహపరిచారు. విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. అతిధులను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే మండలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వారావుపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు విశ్వనాథుని మురళీమోహన్ ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. గురువారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ నరసరావుపాలెం మురళి గృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్, చందన నరసింహారావు ఉన్నారు.



## రతన్ టాటా ప్రధమ వర్ధంతి సందర్భంగా అనాధలు వృద్ధులకు భోజన ప్యాకెట్లు అందజేత



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భారతదేశ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని సీతాయిలంకకు చెందిన టాటా కన్సల్టెంట్ సర్వీసెస్ కన్సల్టెంట్ పోలాబత్తిన బిపిన్ చంద్రపాల్ ఆర్థిక సహాయంతో షిర్డీ సాయి అన్న ప్రసాద సేవా సంస్థ నిర్వాహకులు చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో 35 మంది వృద్ధులు, అనాథలకు బుధవారం భోజన ప్యాకెట్లు అందజేశారు. స్థానిక లంకమ్మ అమ్మవారి ఆలయం, వంతెన సెంటర్, పులిగడ్డ బస్టాప్ సెంటర్ లో ఉన్న అనాథలు, వృద్ధులకు భోజన ప్యాకెట్లను చిట్టా ప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రపాల్ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కమిటీ సభ్యులతో కలిసి ఆయన పౌర హక్కుల రక్షణ చట్టం 1955, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నివారణ చట్టం 1989, మాన్యువల్ స్కావెంజింగ్ చట్టాల అమలు తీరును చర్చించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల వివరాలు, బాధితులకు తక్షణ పరిహారం అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ క్రమంలో ఆయన జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఎన్ని నమోదయ్యాయి, వాటిలో ఎన్ని చార్జిషీట్లు ఫైల్ చేశారు, కేసులను ఫైల్ చేయడంలో జాప్యానికి గల కారణాలు, ఇప్పటివరకు అట్రాసిటీ బాధితులకు నష్టపరిహారం ఎంత అందించారని ఆయన డివిజన్ల వారీగా సమీక్షించారు. బందరు డివిజన్ లో 14 కేసులు, గుడివాడ 6, గన్నవరం 10, అవనిగడ్డ డివిజన్ లో 5 కలిపి మొత్తం జిల్లాలో 35 కేసులు విచారణలో ఉన్నాయని సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు వివరించారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో 31 మంది బాధితులకు రూ.66.23 లక్షలు పరిహారం ప్రభుత్వం ద్వారా అందించినట్లు కమిటీకి తెలిపారు.పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించే దళిత విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థిక సహకారం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు.గూడూరు మండలంలోని కంచకోడూరు, పఠాన్ పేట, అదేవిధంగా వలందపాలెం, నవీన్ మిట్టల్ కాలనీ తదితర గ్రామాలలో సరైన శ్మశాన వాటికలు లేవని, వాటికి రహదారులు, ప్రహరీ గోడలు నిర్మించాలని గుమ్మడి విద్యాసాగర్ తదితర కమిటీ సభ్యులు కలెక్టర్ ను కోరారు. దీనిపై ఆయన స్పందించి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో కె చంద్రశేఖర రావు, ఏఎస్పీ వీవీ నాయుడు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం డీఎస్పీలు సిహెచ్ రాజా, టి విద్యశ్రీ, ధీరజ్ వినీల్, సిహెచ్ శ్రీనివాసరావు, మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, కమిటీ సభ్యులు గుమ్మడి విద్యాసాగర్, వేణుగోపాల్, మహమ్మద్ బాజీ, నక్క విజయబాబు, పి వెంకటేశ్వరరావు, కొండ నాగేశ్వరరావు, నరేష్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయానికి లక్ష విరాళం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రాచీన రామాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి నిమిత్తం 3వ వార్డుకి చెందిన కూనపరెడ్డి రాధాకృష్ణ, పార్వతి దంపతులు కుమారులు త్రినాథ్, కుందన్ కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు విరాళాన్ని గురువారం స్థానిక మూడో వార్డులోని కోదండ రామాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాధాకృష్ణను శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రధాన అర్చక పండితులు క్రోవి శ్రీరామమూర్తి మాట్లాడుతూ విశాల దృక్పథం ఉన్న దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు ఆలయంలో ధూప దీప నైవేద్యములు నిర్వహించడం వలన గ్రామం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అన్నపరెడ్డి కృష్ణ, అన్నపరెడ్డి శ్యాంసుందర్, అన్నపరెడ్డి ఆంజనేయులు, ఓంకారం నాగభూషణం, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, అంబుల వెంకటప్పయ్యతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

### బాణసంచా తయారీ కేంద్రాలు, షాపులు

# అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**ప్రజల భద్రత, శ్రేయస్సులో భాగంగ**

**పోలీస్ వారికి సహకరించండి**

**కృష్ణాజిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు తయారుచేసిన, నిల్వ ఉంచిన, విక్రయించిన వారిపై చట్ట ప్రకారం ప్రకారం చర్యలు తప్పవు దీపావళి పండుగను పురస్కరించుకొని కొంతమంది అక్రమార్కులు లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను, వాటి తయారీ మూడి పదార్థాలను కొనుగోలు చేసి నివాస ప్రాంతాలలో నిల్వ చేయడం, కొంతమంది నివాస గృహాలనే బాణసంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నారు. బాణసంచాను అనుమతి లేకుండా నిల్వ ఉంచిన, తయారుచేసిన, విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలి తెలుపుతూ బాణసంచా విక్రేతలకు నియమ నిబంధనలు గురించి తెలియజేయడం జరిగింది. కొంతమంది ఎటువంటి ప్రభుత్వ, పోలీసు వారి అనుమతి లేకుండా అనధికారికంగా ముడి సరుకులు తీసుకు వచ్చి చాటుమాటున అమ్ముకొని లాభార్జన చేసుకుంటున్నారు. ఇలా అక్రమంగా మందు గుండు సామాగ్రి నిల్వ ఉంచిన, రవాణా చేసిన, తయారుచేసిన, వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి ప్రత్యేక దాడులు నిర్వహించి వారిని అదుపులోనికి తీసుకోవడం జరుగుతుంది. బాణసంచాను తయారి, నిల్వలు, విక్రయాలు నిర్వహించేందుకు పోలీసువారి అనుమతి తప్పనిసరి నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవు. ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా జనావాసాల మధ్యలో గోడాన్స్ ఏర్పాటుచేసి ప్రజా భద్రతను, ఆరోగ్యాన్ని దెబ్బతీసి, నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు బాణసంచా విక్రయ లైసెన్స్ కల్గిన దుకాణదారులు మాత్రమే అమ్మాలి. మిగిలిన ఎవరు విక్రయించినా చట్ట వ్యతిరేఖమే. బాణసంచా విక్రయ/తయారీ లైసెన్స్ కల్గిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి. జిల్లాలో శాశ్వత & తాత్కాలిక బాణసంచా తయారీ లేదా విక్రయాల లైసెన్సు కల్గిన దుకాణాల్లో మాత్రమే బాణసంచా అమ్మాలి. తాత్కాలిక లైసెన్సుదారులు బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి. అగ్నిపమాదాలను నిలువరించేందుకు వీలుగా నియమ నిబంధనలు పక్కాగా పాటించాలి. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలి. 18 సంవత్సరాలలోపు పిల్లలను బాణసంచా విక్రయ, తయారీ పనుల్లో ఉంచుకోరాదు. లైసెన్స్ కలిగి ఉన్న విక్రయిదారులు లైసెన్స్ లేని వారికి విక్రయించిన తద్వారా ఏదైనా ప్రమాదం సంభవించిన దానికి లైసెన్స్ దారులదే పూర్తి బాధ్యత జనావాసా లకు, విద్యాసంస్థలకు, హాస్పటల్స్‌కు దూరంగా బాణసంచా తయారి, విక్ర యాలు నిర్వహించాలి. దీపావళిని పురస్కరించుకొని బాణ సంచాను అనుమ తి లేకుండా నిల్వ ఉంచిన విక్రయాలు జరిపిన తయారుచేసిన వాటిని విని యోగించిన అటువంటి వారిపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు చట్టం, ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని, ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సిబ్బందిని అప్రమత్తం చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాం. అంతేకాకుండా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి, పోలీసు వారి నియమ నిబంధనలను ఏమాత్రం మీరిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పోలీసు అధికారులు బాణాసంచా వ్యాపారులకు తమ సిబ్బందికి భీమా (ఇన్సూరెన్స్) చేయించుకోవాలని, అగ్నిప్రమాదాల సందర్భంలో తక్షణ సహాయానికి ఫైర్ డిపార్ట్మెంట్, పోలీసులను సమాచారమివ్వాలని సూచించారు. ప్రజలకు బాణసంచా అక్రమ నిల్వ, విక్రయ నిబంధనలు పాటించకపోవడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సీఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై కలెక్టర్లతో మాట్లాడారు.ప్రధానంగా, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పురోగతి, గ్రామ వార్డు సచివాలయాల విభాగం 3 అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధులు, మందుల పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగనిర్ధారణ సేవలు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఉపశమన మొత్తాల పంపిణీ, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల డిస్పోజ్, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైస్ మిల్లుల ట్యాగింగ్ తనిఖీ, రైతు సేవా కేంద్రాలు తనిఖీ, ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలపై సానుకూల ప్రజా దృక్పథం తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి సహాయ కలెక్టర్



ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కే చంద్రశేఖరరావు, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, డిఎంహెచ్వో వెంకట్రావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు షేక్ షాహిద్ బాబు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణా యూనివర్సిటీలో మొదలైన క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు







**మచిలీపట్నం మేజర్ న్యూస్:** కెయూ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల పోటీలను తొలి రోజు ఉత్సాహంగా ప్రారంభించారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ సూచనలతో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి సమన్వయంలో వర్సిటీలోని ఇండోర్ స్టేడియంలో లాంఛనంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వై కే సుందర కృష్ణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా పి రాంబాబు పాల్గొన్నారు. క్రీడా మహోత్సవం ఇంకా సాంస్కృతిక కార్యక్రమాల్లో వర్సిటీ ప్రాంగణంలోని మూడు కళాశాలల విద్యార్థులు, వర్సిటీ అనుబంధ కళాశాల అయిన నూజివీడు పీజీ క్యాంపస్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కేరింతలు కొట్టారు.రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు క్రీడా విభాగంలో పురుషులకు మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహించడం జరిగింది. టేబుల్ టెన్నిస్ లో 20 జట్లు, వాలీబాల్ 4 జట్లు, చెస్ విభాగంలో 37మంది ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.ఇంకోవైపు సాంస్కృతిక విభాగంలో సోలో, గ్రూపు సాంగ్స్, డాన్సులతో విద్యార్థులు కదం తొక్కారు. తోటి విద్యార్థులు గ్యాలరీల్లో కూర్చుని కేరింతలు కొడుతూ వీక్షించారు. సాంస్కృతిక విభాగంలో మొత్తంగా సోలో ప్రదర్శనలో 18 గ్రూపు ప్రదర్శనలు దాదాపు పది జరిగాయి.శుక్రవారం రెండో రోజు విద్యార్థులంతా పెద్ద ఎత్తున పాల్గొనే మరొక వినూత్న కార్యక్రమం ఫ్లాష్ మబ్ జరగనుంది.అదే రోజు సాయంత్రం ముగింపు వేడుకల్లో వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే రాంజీ పాల్గొని పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేయనున్నారు.క్రీడలకు సాంస్కృతిక కార్యక్రమాలకు విడివిడిగా బయటి కళాశాలల నుండి న్యాయ నిర్ణయాలను కూడా తీసుకురావడం జరిగింది.క్రీడా విభాగ సమన్వయకర్తగా పిడి డాక్టర్ గోపి సాంస్కృతిక కార్యక్రమానికి సమన్వయకర్తగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్ దుర్గాప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీలోని పలు విభాగాల నుండి బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకుడు చనిపోతే కనీసం మౌనం కూడా పాటించలేదు



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి మైనారిటీ విభాగం కార్యదర్శిగా తెలుగు దేశం పార్టీలో ఆనాడు పనిచేసిన షేక్ అలీ సర్దార్ చనిపోతే కనీసం నేటికి ఒక్కసారి కూడా మౌనం పాటించని ఈ టీడీపీ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ కాజా మాట్లాడుతూ హజ్ కమిటీకి రెండుసార్లు డైరెక్టర్గా ఉర్దూ రాష్ట్ర కార్యదర్శిగా మైనార్టీ సెల్ విభాగానికి తన తండ్రి పనిచేసి కాలం చేస్తే నేటి వరకు ఆయన మరణానికి సానుభూతిగా కనీసం ఒక్కసారి కూడా మౌనం పాటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలో మినీ స్టేడియం రాకుండా పోవడానికి తామే కారణమని టీడీపీ నాయకులు అంటుంటే ఆనాడు అధికారంలో ఉన్నది టీడీపీ కాదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ కి వేణుగోపాలరావుకి మధ్య కమి షన్ల బేరం కుదరకపోవడాన్ని పక్కనపెట్టి ప్రిన్సిపల్ కి కాంట్రాక్ట్ కి మధ్య గొడవలు వచ్చాయని అందుకే పోయిందని అనటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసిపి హయాంలో ఒక భవనమైన నిర్మించారా అని టీడీపీ నాయకులు అడిగిన ప్రశ్నకు ఖాజా సమాధానం చెబుతూ ఒకటో వార్డులో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించింది తాము కాదా అని పేర్కొన్నారు. ప్రస్తుత పిహెచ్సి కూడా బస్టాండ్ సెంటర్లో నిర్మించాలని కొంతమంది స్థల దాతలు ముందుకు వస్తే కాదని ఊరి చివర నిర్మించిన ఘనత టీడీపీది కాదా అని తెలిపారు. బొడ్డు పద్మజ కుమారి చైర్పర్సన్ గా పనిచేసిన సమయంలో కార్యాలయం నుండి 5వేలు కు మించి ఉపసంహారణ చేయకూడదని ప్రభుత్వ రుల్ ఉంటే 30వేలు 1 లక్ష 2 లక్షలు ఎలా లక్షల రూపాయలు విత్డ్రాలు చేశారని ఇవి ఎవరి జేబులోకి వెళ్లాయో సమాధానం చెప్పాలని కోరారు. మాజీ ఇంచార్జి చైర్మన్ హన్ను తనను నిన్నకాక మొన్న కౌన్సిలర్ అయ్యావని అన్నాడని చెబుతూ, తాను ఒకసారి పోటీ చేస్తేనే కౌన్సిలర్ అయ్యానని హన్ను మూడుసార్లు పోటీ చేస్తే ఒకసారే గెలిచేయడని గుర్తు చేసుకోవాలన్నారు. స్థాయి అనేది వయసు పనిలేదని మంచి పనులు చేస్తే వచ్చేదే అని పేర్కొన్నారు.నాలుగు గోడల మధ్య కమిషన్ల కోసం నువ్వు నీ నాయకుడు పోట్లాడుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. పాల కేంద్రానికి అధ్యక్షుడిగా 30 సంవత్సరాల నుండి ఏకపక్షంగా నీవే ఉన్నావని నీ ఇంటి నుండి పాల క్యాను వస్తేగానీ పాల కేంద్రం నుండి పాలు అమ్మే పరిస్థితి లేకుండా చేసింది నీవు కాదా అని అడిగారు. హన్ను కౌన్సిలర్ గా ఉన్న సమయంలో మంచినీటి కొళాయి కనెక్షన్ కోసం కమిషన్లు పెన్షన్ల కోసం కమిషన్లు ఇళ్ల నిర్మాణం కోసం కమిషన్లు ప్రజల వద్ద నుండి వసూలు చేసింది నిజం కాదా అని అన్నారు. పాత్రికేయులు సాక్షిగా తాను వైస్ చైర్మన్గా ఉన్న సమయంలో ఏ ఒక్కరి దగ్గర నుండి అయినా ఒక రూపాయి కమిషన్ తీసుకున్నారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని చాలెంజ్ చేశారు. మీరు ఎవరి దగ్గర ఎన్ని కమిషన్లు తీసుకున్నారు నా వద్ద సాక్షాదారులతో ఉన్నాయని వాపోయారు. బొడ్డు వేణుగోపాలరావు మున్సిపాలిటీ అభివృద్ధి చేశారని ఏలేశారని అతని నాయకులు పదేపదే చెప్పటం అప్పులు చేసి అభివృద్ధి చేయటం అభివృద్ధి అని ప్రశ్నించారు. బొడ్డు వేణు హయాంలో 2.7 కోట్ల అప్పు ఉందని ఇది నిజం కాదా అని ప్రశ్నించారు. పట్టణంలో ఉన్న షాదీ ఖానా ప్రహరీ గోడ ప్రారంభోత్సవం జరిగిన రోజుల్లో అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్ర శేషగిరిరావు చైర్పర్సన్ గా ఉంటే షాదీ ఖానా శిలాఫలకంపై ఎంపి,ఎమ్మెల్యే బొడ్డు వేణుగోపాలరావు పేర్లు వేయించుకున్నారే తప్ప మున్సిపల్ చైర్పర్సన్ శేషగిరిరావు పేరు ఎందుకు లేదని దీనికి బొడ్డు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి కౌన్సిల్ సభ్యులు కటకం ప్రసాదు, సిరివెళ్ల జేఏషు ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్.ఓ.సీల అందజేత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఏపీలో పెద్దఎత్తున సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కింద 7 గురు లబ్ధిదారులకు రూ.11.95 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ లను (ఎల్.ఓ.సి) గురువారం అందజేశారు.మైలవరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొండితోక స్వామికి రూ.1 లక్ష, పలివెల శ్రీనివాసరావుకు రూ.1.20 లక్షలు, మసిముక్కు వెంకట సత్యనారాయణకు రూ.1.75 లక్షలు, జానలపాటి వెంకాయమ్మకు రూ.2లక్షలు, షేక్ వలియా బీకి రూ.1.75 లక్షలు, బట్టు సునీతకుమారికి రూ.2.25 లక్షలు, శాఖమూరి వెంకటరత్నంకు రూ.2 లక్షలు ఎల్.ఓ.సిలు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలు, మధ్య తరగతి కుటుంబాలు, బలహీన వర్గాలకు వైద్య సహాయం అవసరమైన వారికి ఆర్థికసహాయం అందించబడుతోందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దార్శనికులు సీఎం చంద్రబాబు నాయకత్వంలో సీఎంఆర్ఎఫ్ నుంచి వేగంగా ఆర్థిక సాయం మంజూరు అవుతోందన్నారు. ఈ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. లబ్ధిదారుల తరపున సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్‌కు వద్దుపై అవగాహన

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** జాతీయ సేవా పథకం ఘంటసాలపాలెం గ్రామంలో విద్యార్థులు బేస్ లైన్ సర్వే "ప్లాస్టిక్ కు వద్దు" కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించి, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాధాన్యతను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అవగాహనలో వై.బింద్యా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు తాము సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా యన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పర్యావరణ హితం కోసం కలసికట్టుగా పనిచేయాలని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఘంటసాలపాలెంను మారుస్తామనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజలను పట్టించుకునే పరిస్థితిలో లేని కూటమి



**కృష్ణా నదికి వరదలు వస్తే కనీసం రైతుల వైపు కన్నెత్తి చూసిన అధికారులు లేరు....**

**వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే**

**పామర్రు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను పట్టించుకునే పరిస్థితిలో లేదని పామర్రు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. పామర్రు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలను పట్టించుకోవడంలో లేదని విమర్శించారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు అధికారం చేతిలోనికి తీసుకుని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే రాజు లా రాచరిక పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కృష్ణానదికి వరద వస్తే కనీసం జిల్లా స్థాయి అధికారులు వచ్చి పర్యవేక్షించిన సందర్భం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరద వచ్చి ఇన్ని రోజులు అయినా కూడా రైతులను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కంద, అరటి, పసుపు రైతులను ఈ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. పసుపు రైతు1100 రూపాయలు ఫసల్ భీమా కట్టినా కూడా వాటి గురించి పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం ప్రజల గురించి పట్టించుకోవాల్సింది పోయి ప్రశ్నిస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎవరైనా ప్రజలు ఇబ్బందులు పడితే ఆ ఇబ్బందులు తెలియపర్చడానికి వైసిపి తరపున డిజిటల్ యాప్ ప్రారంభించామని తెలిపారు. పామర్రు నియోజకవర్గంలో ప్రతి రోజు పేకాటలు నాయకులు, అధికారుల అండతో జరుగుతున్నాయని ఆరోపించారు. విచ్చలవిడిగా జూదం నడుస్తున్నా అధికారులు సైతం కళ్ళు మూసుకుని కూర్చొని ఉండటం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజలందరూ కూడా ఇక్కడ శాసనసభ్యుడిని హాస్యాస్పదంగా చూస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 16 నెలలైనా కూడా రోడ్లు వెయ్యడం లేదని, కాంట్రాక్టర్లను బెదిరింపులకు గురిచేస్తూ వారికి నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇస్తున్నారని అనిల్ కుమార్ ఆరోపణలు గుప్పించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని కుమ్మరిగుంట్ల గ్రామానికి చెందిన గుగులోతు నాగరాజు అనే యువకుడు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని యువ నాయకుడు గుగులోతు రమేష్ అందించారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పిల్లలు పట్ల తల్లిదండ్రులు ఎంతో బాధ్యతతో ఉండాలని వారు చేస్తున్న పనులుగమనిస్తూ ఉండాలన్నారు. పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా క్రమశిక్షణతో ఉండే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

## బోధనేతర పనులు విద్యాశక్తి కార్యక్రమాల బహిష్కరణ



**రెడ్డిగూడెం, అక్టోబర్ 9,మేజర్ న్యూస్ :** ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ ఏడవ తేదీన విజయవాడలో జరిగిన పోరుబాట కార్యక్రమంలో ఈ నెల పదవ తేదీ నుండి పాఠశాలల్లో బోధనేతర పనులు, విద్యాశక్తి కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో నాయకులు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర నాయకుల నిర్ణయం మేరకు ఈ రోజు రెడ్డిగూడెం మండల విద్యా శాఖాధికారి-2 పజ్జూరి రమేష్ కి ఫ్యాప్టో నాయకులు వినతి పత్రం అందించారు. పదవ తేదీ నుండి ఉపాధ్యాయుల ముఖ హాజరు, విద్యార్థుల హాజరు తప్ప, వేరే బోధనేతర కార్యక్రమాలు చేయబోమని ఫ్యాప్టో నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు పి.భవాని, టి.అరుణ, డి.ప్రకాష్, అనిల్,వల్లెపు శ్రీనివాసరావు, కట్టా విజయ్, రవిశంకర్, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## అసెంబ్లీలో పీయూసీ సమావేశంలో ఎమ్మెల్యే వసంత



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** అమరావతి లోని ఏపీ అసెంబ్లీ హాల్లో గురువారం జరిగిన పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి) సమావేశంలో పి.యు.సి సభ్యులైన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 52 ప్రభుత్వ రంగ సంస్థలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ నిర్వహణ, పని తీరును, ఖాతాలను, ఆదాయ వ్యయ నివేదికలను, ఆడిట్ సమాచారాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా, అవినీతి, నిర్లక్ష్యం, నష్టాలపై క్లుప్తంగా విచారణ చేసి, ప్రభుత్వానికి, శాసనసభకు నివేదికలు అందిస్తున్నట్లు వెల్లడించారు.పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ ప్రభుత్వ రంగ సంస్థల్లో స్వచ్ఛత, సమర్థత, ప్రజాధనం వినియోగంపై సమగ్రంగా విశ్లేషించి తగు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సహచర పి.యు.సి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ పరీక్ష ఫీజు వితరణ



**పెడన, మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాజమండ్రి కి చెందిన మానవతా వాది శ్రీనివాస్ అయ్యంగార్ వారి ఆర్థిక సౌజన్యంతో ఇంటర్మీడియట్ చదువు చున్న ప్రతిభ కలిగినవిద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కె సి యస్వీ రామారావు చేతుల మీద రూ.5000లు విలువైన కళాశాల యూనిఫామ్, పరీక్ష ఫీజులు ఐదుగురుకు అందజేయడం జరిగిందని పేరిశెట్టి నాగరవి తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెసి.యస్వీ రామారావు, కట్టా నాగేశ్వరరావు, పేరిశెట్టి నాగరవి, మారీదు వెంకట గంగాధర్, గిరి, రాజ్యలక్ష్మి,మధులత, విద్యార్థులు పాల్గొన్నారు.



## పూరిపాక మంటను స్క్రిప్టుగా మలిచిన వైసీపీ సర్పంచ్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** పూరిపాకలో సంభవించిన మంటల ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించిన ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్, ఇది వైకాపా పార్టీ రచించిన తాడేపల్లి స్క్రిప్టు అని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే వైసీపీ ఇలా కుళ్లిపోయిన రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. విగ్రహాలు పగలగొట్టడం, తగలబెట్టడం వంటి చర్యలు వైసీపీకి ప్రత్యేక గుర్తింపు. అంబేద్కర్ పై నిజమైన గౌరవం ఉంటే, ఆయన్ను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోకూడదు," అని వ్యాఖ్యానించారు. విజయ్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ, "గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగాన్ని ఖండించే విధంగా చట్టాలు తీసుకువచ్చిన మీరు, ఇప్పుడు రాజ్యాంగ నిర్మాతపై ప్రేమ చూపడం నీతి విరుద్ధం. దళితులపై అంత ప్రేమ ఉంటే, వారికోసం ఉన్న 27 సంక్షేమ పథకాలను ఎందుకు రద్దు చేశారు? అంబేద్కర్ విదేశీ విద్యా పథకానికి పేరు మార్పు అవసరం ఎందుకు పడింది?" అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇటీవల జరిగిన పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రమాద మరణాన్ని కూడా వైసీపీ రాజకీయంగా వాడుకోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. "అబద్ధాలు, అసత్యాలు, విష ప్రచారమే వైసీపీ సిద్ధాంతం. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించాలి," అని విజ్ఞప్తి చేశారు. విజయ్ కుమార్ గుర్తుచేస్తూ, "గతంలో టీటీడీ పింక్ డైమండ్ వ్యవహారంలోనూ వైసీపీ తప్పుడు వార్తలతో ప్రజలను మభ్యపెట్టింది. వివేకానంద హత్య కేసులో ఎటువంటి సంబంధం లేని చంద్రబాబునాయుడిపై ఆరోపణలు గుప్పించి విష ప్రచారానికి పాల్పడ్డారు. కానీ, ఇప్పుడు ఆ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు," అని స్పష్టం చేశారు.

## వేణుగోపాల రెడ్డిని పరామర్శించిన గన్నె ప్రసాద్(అన్నా)



**రెడ్డిగూడెం, అక్టోబర్ 9, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జానలపాటి వేణుగోపాలరెడ్డిని గురువారం ఆయన నివాసం వద్ద గన్నె ప్రసాద్ పరామర్శించారు. ఎంపీటీసీ సభ్యురాలు స్వరాజ్యం మరణ వార్త చాలా బాధాకరం.ఆమె ఒక మంచి గృహిణి మాత్రమే కాకుండా,ప్రజల పట్ల మమకారం కలిగి వేణుగోపాలరెడ్డి రాజకీయ ప్రయాణంలోఅండగా నిలిచారని,ఆమె లేని లోటు భర్తీ చేయలేనిదని, దేవుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని,కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని,తన మనఃపూర్వక ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాతెలుగు యువత ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, ఉయ్యూరువెంకటేశ్వర రెడ్డి(పెద్ద బాబు), పామర్తి శ్రీనివాస రావు, బాలకృష్ణారెడ్డి, పోతురాజు బాలకృష్ణ, మైనార్టీ నాయకులు,షేక్ గాలీషా,పడిశాల సురేష్ మల్లాది.నాగభూషణం, తదితరులు పాల్గొని సానుభూతి తెలియజేశారు.

## శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు




**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ పైడమ్మ అమ్మవారి ఆలయహుండీని గురువారం లెక్కించగా 1,47,207 రూపాయల ఆదాయం లభించిందని ఆలయ కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆలయంలో సాంప్రదాయ బద్ధంగా ఆలయ ఉండిని లెక్కించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త దాసు వాయునందరావు ఆశాది దాసు శ్యాము సి ఎఫ్ ఈ ఓ అరుణ,పాలక మండలి సభ్యులు ఉన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రభుత్వ వసతి గృహాల్లోనీ విద్యార్థుల సంక్షేమం ఆరోగ్యం తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా జిల్లాలోని 90 ప్రభుత్వ వసతి గృహాల్లో మంచినీటి ఉపరితల జలా శయాలను నెలకోసారి పరిశుభ్రం చేయాలన్నారు. ఇందుకోసం ఒక రిజిస్టర్ను నిర్వహించి స్థానిక ప్రజల సంతకాలు తీసుకోవాలన్నారు. అన్ని వసతి గృహాలను ఒకసారి పూర్తిస్థాయిలో పారిశుద్ధ్యం సంబంధిత మునిసిపాలిటీ, పంచా యతీలు నిర్వహించాలన్నారు. వసతి గృహాల చుట్టుపక్కల చెత్తాచెదారా లను తొలగించాలన్నారు. అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఒక యాప్ను సిద్ధం చేసి ఈ పనులన్నిటిని అందులో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు.మంచినీటి పరీక్షల పరికరాలను పరీక్షించే పరికరాలను సరఫరా చేసేందుకు సంబంధిత కాంట్రాక్టర్ తో సంప్రదించి వాటిని కొనుగోలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వసతి గృహంలో క్లోరినేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల సంక్షేమ అధికారులకు నీరు, ఆహార నాణ్యతల పరీక్షలపైన శిక్షణ తరగతులు నిర్వహించి సరైన అవగాహన కలిగించాలన్నారు. వైద్యాధికారులు, ఏఎన్ఎంలు ప్రతి నెల 3 వ గురువారం వసతి గృహాన్ని సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల వంట వాళ్లతో పాటుగా మధ్యాహ్నం భోజనం వండే వంటవాళ్లకు కూడా హైజనిక్ స్థితులలో ఎలా వంట వండాలి, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృ హాలను తనిఖీ చేసి చేపట్టవలసిన పనులు అన్నీ జరిగాయా లేదా పరిశీలిం చాలన్నారు. ఎక్కడైనా అనుకోని సంఘటనలు జరిగితే వెంటనే వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా అక్కడి నీటి నమూనా లను సేకరించి పరీక్షించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నీటిని తెప్పించి నీటి పరీక్ష పరికరాలు ఎలా పనిచేస్తాయో స్వయంగా పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్.సి. సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డిఎంహెచ్వో డాక్టర్ ఏ వెంకట్రావు, ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఇ సోమశేఖర్, ఎన్ ఐ సి డి ఐ ఓ ఫణి కృష్ణ, ఎం ఐ హెచ్ పి ప్రాజెక్ట్ ఇంచార్జి డాక్టర్ సాయి కిరణ్, ఆహార భద్రత అధికారి గోపాలకృష్ణ, రుద్రవ రం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సింగరాయ, మైనార్టీస్ అధికారి బి రవి, వైద్యులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మండలి విగ్రహానికి వెంకటాపురం నాయకుల ఘన నివాళి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రగతి ప్రదాత ఎంవీ కృష్ణారావు అని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ అన్నారు. అవనిగడ్డలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ, తెలుగు జాతి రత్నం స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం వంతెన సెంటరులో ఎంవీ కృష్ణారావు విగ్రహానికి మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ రావి వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ అధ్యక్షులు గొరిపర్తి వేణుగోపాలకృష్ణ, జనసేన నాయకుడు, జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ శాఖమూరి బాలాజీ, గ్రామ కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మోపిదేవి మండల టీడీపీ, జనసేన, బీజేపీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, సనకా ప్రశాంత్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీసీ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ప్రముఖ న్యాయవాది బొప్పన సుబ్రహ్మణ్యం, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, ఏఎంసీ డైరెక్టర్ మాతంగి వెంకటేశ్వరమ్మ, మహిళా నాయకులు విశ్వనాథపల్లి పాప, కడవకొల్లు కుమారి, ఆకుల సీతారామమ్మ, రేపల్లె బాలమ్మ, కూటమి నాయకులు బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), సిద్దినేని అశోక్ నాయుడు, దేగల రాఘవ, అన్నపరెడ్డి రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల దొంగ నరేంద్ర మోడీ గద్దె దిగాలని డిమాండ్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఓట్ల చోరీ తో గద్దె నెక్కిన ప్రధాని నరేంద్ర మోడీ గద్దె దిగాలి అని,వారి మిత్రపక్ష ఎన్డీఏ ఎన్డీఏ కూటమికి సహకరిస్తున్న ఈసీ (ఎన్నికలసంఘం) తీరు కు వ్యతిరేఖంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ చోరీ గద్దె చోడ్ పోరాటం నకు మద్దత్తు గా పీసీసీ అధ్యక్షులు వైస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈరోజు మైలవరం పట్టణం లో స్థానిక నాయకులతో కలసి కరపత్రం లు పంచుతూ ప్రజలనుండి సంతకాల సేకరణ లో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు బొర్రా కిరణ్. అధికార బీజేపీ పార్టీతో ముఖ్యం గా మోడీ అమిత్ షా లతో కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కు అయిన్ది అని అన్నారు.ఎన్నికలపై లేవనెత్తిన సందేహాలు ఆరోపణలకు ఎలక్షన్ కమిషన్ సరిఅయిన సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ..,ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ, ప్రజల ఓట్లను దోచుకుని బీజేపీ కూటమి ప్రభుత్వం మూడో సారి గద్దెనెక్కింది. ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలకు పాల్పడి, లేని ఓట్లను ఉన్నట్లుగా చూపించి, ఉన్న ఓట్లను తొలగించి, బీజేపీ ఓట్ చోరికి పాల్పడింది. దీని వల్ల నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోకుండా, వారికి నచ్చిన నాయకులను ఎన్నుకునే అధికారాన్ని కోల్పోయారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటును హక్కుగా పొందాలనేది కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం. కేంద్ర ఎన్నికల సంఘం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పలు డిమాండ్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ముందు పెట్టింది.ఫోటోలతో స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించిన వివరాలు బహిరంగ పరచాలి.తొలగించిన ఓట్లలో తప్పులు దొర్లితే సమస్య పరిష్కానికి ఫిర్యాదుల వ్యవస్థ అందుబాటులో ఉంచాలి.ఎన్నికలకు చివరి నిమిషంలో ఓట్ల తొలగింపు లేదా చేర్పులను నివారించాలి. స్పష్టమైన కట్ ఆఫ్ తేదిని ముందుగానే ప్రకటించాలి. ఉద్దేశ్య పూర్వకంగా ఓట్ల తొలగింపుకు పాల్పడిన అధికారులు/ఏజెంట్ల మీద చర్యలు తీసుకోవాలి.'ఒకే వ్యక్తి – ఒకే ఓటు మా పోరాటం' అని,అధికార పార్టీతో కుమ్మక్కైన ఎన్నికల సంఘ ఈసీ పారదర్శకత లేకుండా ఓట్లను తొలిగించిందని ఆరోపించారు.అక్ర మార్కులను శిక్షించాలని రాహుల్గాంధీ చేపట్టిన ఈ పోరాటానికి మద్దత్తుగా ప్రతిఒక్కరూ రాహుల్ కు మద్దతు గా ఉండి మీ ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు.ఇప్పటికి అయినా ప్రతిఒక్కరు ఆలోచించి,రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని,తమ పవిత్రమైన ఓటు హక్కు ను కాపాడు కోవాలని మీ ఓటు మీరే వేసుకోవాలని,దొంగ ఓట్లతో గద్దె ను ఎక్కినా ఈ మోడీ,ఈ బీజేపీ ఎన్డీఏ కూటమికి వ్యతిరేఖంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు శీలం రామకృష్ణ,దోసపాటి గిరి కుమార్, పిట్టల నాగేశ్వరావు, అన్నవరపు దుర్గారావు, బండి చంటి (పొందుగుల),అక్కల ప్రసాద్, చెరుకు ఆనందరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# డైమెన్సిటీ 9500 చిప్‌సెట్‌తో అధునాతన ఏఐ అనుభవాలు



**వైజాగ్, మేజర్ న్యూస్ :** అధునాతన కృత్రిమ మేధ అనుభవాలే డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ లక్ష్యమని మీడియాటెక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అంకు జైన్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం రెండు బిలియన్లకు పైగా కనెక్టెడ్ పరికరాలకు శక్తిని ఇచ్చే ప్రముఖ ఫాబ్లెస్ సెమీకండక్టర్ కంపెనీ మీడియాటెక్, కృత్రిమ మేధ (ఏఐ) భవిష్యత్తును మలిచేందుకు తన సాంకేతిక దిశను బలపరుస్తుందన్నారు. కంపెనీ టీఎస్ఎంసీతో కలిసి తదుపరి తరం ఫ్లాగ్‌షిప్ సిస్టమ్ ఆన్ చిప్ ను ఎన్2పీ ప్రాసెస్ టెక్నాలజీపై అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ చిప్ ఉత్పత్తి వచ్చే సంవత్సరం చివర్లో ప్రారంభం కానుందన్నారు. కంపెనీ తన తాజా ఫ్లాగ్‌షిప్ చిప్‌సెట్ 'డైమెన్సిటీ 9500'ను ఆవిష్కరించిందన్నారు. ఈ చిప్‌సెట్ తదుపరి తరం 5జీ స్మార్ట్‌ఫోన్లను శక్తివంతం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఇది ఆన్-డివైస్ ఏఐ, కన్సోల్ స్థాయి గేమింగ్ అనుభవం, అద్భుతమైన విద్యుత్ సామర్థ్యంతో మొబైల్ పని తీరును పూర్తిగా కొత్త స్థాయికి తీసుకెళుతుంది. ఐఎంసీ 2025 సందర్భంగా మీడియాటెక్ తన తాజా ఫ్లాగ్‌షిప్ చిప్‌సెట్ డైమెన్సిటీ 9500 సామర్థ్యాలను ఆధునిక ఏఐ గేమింగ్ డెమోస్ ద్వారా ప్రదర్శించింది. వీటిలో ఇమేజ్-టు-ఇమేజ్ స్టైల్ కన్వర్షన్, 4కే రిజల్యూషన్ టెక్స్ట్-టు-ఇమేజ్ జనరేషన్, అన్‌రియల్ ఇంజిన్ టెక్నాలజీలు (మెగా లైట్, నానైట్) ద్వారా మొబైల్ ఫోన్లలోనే కన్సోల్-గ్రేడ్ రియల్‌టైమ్ విజువల్స్, డైనమిక్ లైటింగ్, ఏపీఏ స్థాయి గ్రాఫిక్స్‌ను చూపించింది. ఈ సెషన్‌లో వివో, ఒప్పో, శాంసంగ్, టెక్నో, లావా వంటి ఓఈఎం భాగస్వాములు పాల్గొన్నారు. ఒప్పో ఇండియా పీఆర్, కమ్యూనికేషన్స్ హెడ్ గోల్డీ పట్నాయక్ తమ రాబోయే ఫైండ్ ఎక్స్9 సిరీస్ గురించి మాట్లాడారు. ఏఐ రోజు వారీ జీవితంలో కీలకంగా మారుతుందన్నారు. వినియోగదారులు మరింత తెలివైన, వేగవంతమైన, వ్యక్తిగత అనుభవాలను అందించడం, అదే సమయంలో విద్యుత్ సామర్థ్యాన్ని కాపాడే పరికరాలను ఆశిస్తున్నారని పేర్కొన్నారు. మా ఫ్లాగ్‌షిప్ డైమెన్సిటీ 9500 చిప్‌సెట్ ఈ అవసరాలకు తగిన ఆన్-డివైస్ ఏఐ, అత్యున్నత పనితీరు, పవర్ ఎఫిషియెన్సీని అందిస్తోందన్నారు. 'ఇన్నోవేట్ టు ట్రాన్స్‌ఫార్మ్' అనే ఐఎంసీ 2025 థీమ్‌కు అనుగుణంగా, కనెక్టివిటీ, కంప్యూటింగ్, మల్టీమీడియా టెక్నాలజీల్లో మీడియాటెక్ తన దీర్ఘకాల నైపుణ్యాన్ని ప్రదర్శించిందని తెలిపారు

# పర్ర చివర చివరలో అగ్ని ప్రమాదం పూరీలు దగ్ధం



**నాగాయలంక అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం పరచివర గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒంటి నిట్టాడి పూరీలు దగ్ధం కాగా కట్టు బట్టల తో నిలిచిన వృద్ధురాలికి అండగా నిలుస్తామని నియోజకవర్గ యువ నాయకులు మండలి. వెంకట్రామ్‌అన్నారు. గురువారం ఆమెను నియోజకవర్గ యువ నాయకులు వెంకట్రాం పరామర్శించినారు గ్రామీణ యువజన వికాస సమితి తరపున దుప్పట్లు నూతన వస్త్రాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగాయలంక సబ్ బ్రాంచ్ తరపున తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ భోగాది శివ విష్ణు వంట పాత్రలు కూరగాయలు నిత్యవసర సరుకులు బియ్యం అందజేశారు. తాసిల్దార్ వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేశారు పక్కా గృహం మంజూరుకు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సహకారంతో కృషి చేస్తానని భరోసా ఇచ్చారు దాతలు మరింత గా వృద్ధురాలికి సహాయము చేయాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో నాగాయలంక మండల,తాసిల్దార్ సిహెచ్. విరాంజనేయ ప్రసాద్ విఆర్ఓ కొక్కిలిగడ్డ మస్తాన్రావు దేవన బోయిన నాగేశ్వరరావు తమ్ముడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని నారు.

# కోటక్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్‌తో గోల్డ్, సిల్వర్ ఇన్వెస్ట్మెంట్ అవకాశాలు

**ఎన్ఎఫ్ఓ అక్టోబర్ 6, 2025న ప్రారంభం, అక్టోబర్ 20, 2025న ముగుస్తుంది**

**విజయవాడ, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ 'కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్' అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ ఓపెన్-ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్ పథకం కోటక్ గోల్డ్ ఈ.టి.ఎఫ్, కోటక్ సిల్వర్ ఈ.టి.ఎఫ్. యూనిట్లలో పెట్టుబడి చేస్తుంది. విలువైన ఈ రెండు లోహాల్లో (బంగారం, వెండి) పెట్టుబడి అవకాశాన్ని అందిస్తూ, దీర్ఘకాలిక మూలధన వృద్ధిని సాధించడం ఈ నూతన పథక ముఖ్య లక్ష్యం. ఈ పథకం 2025 అక్టోబర్ 6న ప్రారంభం అవుతుంది. అక్టోబర్ 20, 2025న ముగుస్తుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాలు సాంప్రదాయంగా మూలధన నిల్వలుగా ఉపయోగించబడ్డాయి. అవి ద్రవ్యోల్బణం కరెన్సీ విలువ తగ్గుదల నుండి రక్షణగా పని చేశాయి. ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుతుండగా, పరిశ్రమలలో పెట్టుబడి రంగంలో వెండి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.) ఈ తరగతిలో సమయానుకూలమైన, వైవిధ్యభరితమైన పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది.

గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్స్ (ఎఫ్.ఓ.ఎఫ్.), కోటక్ గోల్డ్ ఇ.టి.ఎఫ్., కోటక్ సిల్వర్ ఇ.టి.ఎఫ్. లలో పెట్టుబడి పెట్టి, ఇరువురు లోహాలపై పెట్టుబడి పెట్టడానికి ఖర్చు తక్కువైన మార్గాన్ని అందిస్తుంది. ఈ ఫండ్‌లో ఇన్-హౌస్ క్వాంటిటేటివ్ మోడల్ ద్వారా బంగారం, వెండి ధరల మార్పులను బట్టి పెట్టుబడి కేటాయింపు నిర్ణయించబడుతుంది, తద్వారా మానవ పక్షపాతం లేకుండా సమతుల్య నిర్ణయాలు తీసుకోబడతాయి. ఈ మోడల్‌లో డైనమిక్ రీబ్యాలెన్సింగ్ వ్యవస్థ ఉండి, మార్కెట్ మార్పులను పట్టుకోవడంలో సహాయపడుతుంది. దీనివల్ల ప్రమాణపూర్వకంగా, డేటా ఆధారంగా విలువైన లోహాల మార్కెట్‌లో భాగస్వామ్యం కల్పిస్తుంది. కోటక్ మహీంద్రా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నిలేష్ షా మాట్లాడుతూ ఇలా అన్నారు. "అసెట్ అలొకేషన్ అంటే ప్రతి పిచ్‌కి సరైన ఆటగాళ్లను ఎంచుకోవడమే. మార్కెట్లు తారుమారుగా ఉన్నప్పుడు బంగారం, వెండి ఎప్పుడూ పోర్ట్‌ఫోలియోలో ఆల్‌రౌండర్స్ పాత్ర పోషిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుతున్నాయి, వెండికి పరిశ్రమలలో ఉపయోగం పెరుగుతోంది, అలాగే ఈక్విటీ మార్కెట్లు మార్మోగుతున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారులు ఈ లోహాల విలువను సద్వినియోగం చేసుకోవాలి. విలువైన లోహాలలో పెట్టుబడి పెట్టడం అంటే త్వరిత లాభాల కోసం పరుగులు తీయడం కాదుబీ అన్ని ఋతువులకూ సిద్ధంగా ఉండే బలమైన జట్టును తయారు చేయడం. కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్. పెట్టుబడిదారులకు ఒకే ఫలితంపై పందెం కట్టకుండా, క్రమబద్ధమైన రీతిలో వైవిధ్యం సాధించే అవకాశం ఇస్తుంది. ఎందుకంటే పెట్టుబడుల ప్రపంచంలో విజయం తెచ్చేది అతిముఖ్యత కాదు. సరైన మిశ్రమం, స్థిరత్వం." ఈ ఫండ్‌ను దీర్ఘకాలిక మూలధన వృద్ధి కోరుకునే పెట్టుబడిదారుల కోసం రూపొందించారు. ముఖ్యంగా బంగారం, వెండి వంటి విలువైన లోహాల ద్వారా. ఇది సాంప్రదాయ ఈక్విటీ, డెట్ ఇన్వెస్ట్మెంట్లకు మించి తమ పోర్ట్‌ఫోలియోను వైవిధ్యం చేయాలనుకునే వారికి అనుకూలం, ముఖ్యంగా మ్యాక్రో ఎకనామిక్ అనిశ్చితి పరిస్థితుల్లో. వ్యక్తిగత ఇ.టి.ఎఫ్.లలో పెట్టుబడి పెట్టినప్పుడు, బంగారం-వెండి మధ్య రీబ్యాలెన్స్ చేయడం వల్ల క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రావచ్చు. అయితే, కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్. ఈ అలొకేషన్‌ను అంతర్గతంగా నిర్వహిస్తుంది, అందువల్ల బంగారం, వెండి మధ్య మార్పుల్లో టాక్స్ భారం లేకుండా పెట్టుబడి పెట్టే సులభమైన, పన్ను-సమర్థమైన మార్గాన్ని అందిస్తుంది.

కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్. ఫండ్ మేనేజర్ రోహిత్ టాండన్ మాట్లాడుతూ, "కోటక్ గోల్డ్ సిల్వర్ ప్యాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్. పెట్టుబడిదారులకు విలువైన లోహాల్లో పెట్టుబడి పెట్టేందుకు సులభమైన పరిష్కారం అందించడానికి రూపొందించబ డింది. బంగారం, వెండి. ఈ రెండు లోహాల సామర్థ్యాన్ని ఒకే ఫండ్‌లో సమీకరించడం ద్వారా, పెట్టుబడిదారులు ఈ రెండు ఆస్తుల స్వభావం వల్ల లాభపడే అవకాశం పొందుతారు. ఈ ఫండ్‌లో రూల్-బేస్డ్ క్వాంటిటేటివ్ మోడల్ ఉపయోగించబడుతుంది, ఇది కోటక్ గోల్డ్ ఇ.టి.ఎఫ్., కోటక్ సిల్వర్ ఇ.టి.ఎఫ్.ల మధ్య డైనమిక్ రీబ్యాలెన్సింగ్ చేస్తుంది. ఈ విధానం మార్కెట్ మార్పులను సమయానికి గుర్తించి, పెట్టుబడిదారులకు రెండు లోహాల్లోనూ సకాలంలో, సమతుల్యమైన ఎక్స్పోజర్ అందించడంలో సహాయపడుతుంది," అని తెలిపారు. ఈ పథకం 2025 అక్టోబర్ 6 నుండి ప్రజలకు చందా కోసం అందుబాటులోకి రానుంది, 2025 అక్టోబర్ 20 న ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం ?100 తో పెట్టుబడి ప్రారంభించవచ్చు, ఆ తరువాత ఏదైనా మొత్తం పెట్టుబడి చేయవచ్చు. కోటక్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఎఫ్.ఓ.ఎఫ్. గురించి మరిన్ని వివరాల కోసం దయచేసి సందర్శించండి: %https://www.kotakmf.com/documents/Kotak%20Gold%20Silver%20Passive%%20ఎఫ్.ఓ.ఎఫ్. %20%NFO%20Presentation%2029092025

## దివి గోపాల ఆచార్యుల విగ్రహ ఆవిష్కరణకు సర్వం సిద్ధం



**నాగాయలంక అక్టోబర్ 9 మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం భావదేవరపల్లి గ్రామంలోని శ్రీ భవన్నారాయణ స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణం వద్ద మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమము సర్వం సిద్ధమై ప్రారంభోత్సవ కార్యక్రమానికి శాసనసభ్యులు పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేసి విగ్రహ ఆవిష్కరణ చేస్తారని భావదేవరపల్లి సర్పంచ్ మండల్ ఉదయ్ భాస్కర్ పాత్రికేయ, సమావేశంలో తెలియపరిచినారు ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు కూటమి పెద్దలు దీవి గోపాలచారుల అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరి ఉన్నారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలము లోని పోలిశెట్టిపాడు గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి టిప్పు సుల్తాన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం జరిగిందని రైతులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేసి ఎలుకలు పంటలను నష్టపరిచే విధానం,, ఎలుకల మందు బ్రోమోడయోలిన్ ఎర తయారీ రైతులకు చూపించి, ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి బి.నరేంద్ర, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పీక్లా నాయక్ గ్రామ సర్పంచ్ బి.చిట్టిబాబు,పోలిశెట్టిపాడు సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జి.ప్రసాద్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.భీమా నాయక్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వర్షపు నీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారాన్ని తీసుకురావాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం పెనుమనేని పాలీ క్లినిక్ రోడ్ ఆటోనగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షం పడిన కాసేపటికే పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్లో నీటి నిల్వలు ఎక్కువ మొత్తంలో ఉండటం, డిసిల్టింగ్ పనులు ఎన్ని చేసినప్పటికీ రోడ్డుమీద వర్షపు నీటి నిల్వలు అలాగే ఉండటం గమనించి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ కన్సల్టెంట్స్ తో దీనికి ఒక శాశ్వత పరిష్కారానికై పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్ పరిసర ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైన్ల ప్రవాహానికి అడ్డొచ్చే ఆక్రమణలను, ఇరుకైన మార్గాలను తొలగించి, కాలువలను వెడల్పు చేసే ప్రక్రియ మొదలుపెట్టాలని అధికారులను కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన నిల్వ ఉండకుండా శరవేగంగా చర్యలు తీసుకొని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అప్పటివరకు మాన్సూన్ రెస్పాన్స్ టీమ్లను అప్రమత్తంగా ఉంచుతూ వర్షపునీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ఆటోనగర్ లోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ను పరిశీలించారు. సర్కిల్ 3 లోని వ్యర్థాలు సేకరించే ఆటోలు సర్కిల్ 2 అజిత్ సింగ్ నగర్ లో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ కు వెళ్లి రెండో ట్రిప్ కు వచ్చి వ్యర్థాలు సేకరించేందుకు ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నందున, సర్కిల్ 3 లోని ప్రాంతాలలో సేకరించే వ్యర్థాల క్లాప్ వాహనాలు సర్కిల్ 3 లోనే నిలుపుకొనేటకు ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లో పార్కింగ్ చేసే చర్యలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కమిషనర్ తో పాటు చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** దేశంలో మరే ఇతర రాష్ట్రం లో లేని విధంగా ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే చెత్త నుంచి విద్యుత్ తీసే రెండు ఎనర్జీ ప్లాంట్స్ ఉన్నాయని ఇపుడు వాటికి తోడు మరో నాలుగు ప్లాంట్లు ఏపీ లో ఏర్పాటు కావడం గర్వించదగ్గ విషయమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ అన్నారు. విజయవాడలోని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ కార్యాలయం వేదికగా నూతనంగా ఏపీలో ఏర్పాటు కాబోతున్ననాలుగు వేస్ట్ టూ ఎనర్జి ప్లాంట్లకు సంబంధించి జరిగిన ఒప్పంద కార్యక్రమంలో పట్టాభి రామ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర" ఉద్యమం సీఎం చంద్రబాబు సారథ్యంలో వేగంగా ముందుకు వెళ్తుందని,స్వచ్ఛత విషయంలో ఏపీ రోల్ మోడల్‌గా నిలవాలన్నదే సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ ఆకాంక్ష అని పట్టాభి రామ్ తెలిపారు.చెత్త మీద పన్నువేసిన గత చెత్త ప్రభుత్వం రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తని వదిలి వెళ్లిందని ఆ చెత్తని ముందు నుంచి చెప్పినట్టుగానే అక్టోబర్ 2 గాంధీ జయంతి, స్వచ్ఛ దివస్ నాటికి బయో మైనింగ్ ద్వారా క్లియర్ చేయడం జరిగిందని

#### చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ల ఏర్పాటుకి

## 'జిందాల్', 'ఆంటోనీ లారా' ఏజెన్సీలతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఒప్పందం




మిగిలిన 20 లక్షల టన్నుల లెగసి వేస్ట్ కూడా ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి క్లియర్ చేసి ఆంధ్ర ప్రదేశ్ ని డంపింగ్ యార్డు రహితంగా మార్చే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు ముందుకు వేస్తోందని పట్టాభిరామ్ స్పష్టం చేసారు. ప్రసుతం గుంటూరు,విశాఖపట్నంలో జిందాల్ సంస్థ ఏర్పాటు చేసిన రెండు చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ల ద్వారా ఘన వ్యర్థాలను విద్యుత్ రూపంలోకి మారుస్తున్నారని పట్టాభిరామ్ తెలిపారు. 2021వ సంవత్సరం అక్టోబర్ నుంచి గుంటూరు లో ఉన్న ప్లాంట్‌కు ప్రతి రోజూ చుట్టుపక్కల ఉన్న మున్సిపాల్టీల నుంచి 1400 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను తరలించి అక్కడ 20 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారని అలాగే విశాఖపట్నం ప్లాంట్‌లో ప్రతి రోజూ 1200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాల ద్వారా 15 మెగా వాట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని పట్టాభిరామ్ అన్నా రు. ఇప్పుడు వీటికి తోడు కొత్తగా మరో 6 చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ల ఏర్పాటు జరుగుతుందని అందులో భాగంగానే నాలుగు ప్లాంట్ల ఏర్పాటుకి సంబంధించి ఈ రోజు "జిందాల్" సంస్థ ఏపీ ప్రెసిడెంట్ చారి, అతని ప్రతినిధుల బృందం అలాగే "ఆంటోనీ లారా" ఏజెన్సీ ఎండి జోస్ ఆం టోనీ లారా ప్రతినిధుల బృందం పూణే వారితో ఒప్పందం చేసుకోవడం జరి గిందని పట్టాభిరామ్ తెలిపారు. ఈ నాలుగు ప్లాంట్లలో నెల్లూరులో 604 టన్నుల చెత్తతో 12 మెగా వాట్లు,కాకినాడలో 957 టన్నుల చెత్తతో 15 మెగా వాట్ల టెండర్ ని జిందాల్ సంస్థ దక్కించుకుందని అలాగే కర్నూలులో 751 టన్నుల చెత్తతో 15 మెగా వాట్లు, కడపలో 781 టన్నుల చెత్తతో15 మెగావాట్ల తయారీకి సంబంధించిన ప్లాంట్ల టెండర్‌ని "ఆంటోనీ లారా" ఏజెన్సీ సంస్థ దక్కించుకుందని పట్టాభిరామ్ తెలిపారు. వీటితో పాటు విజయవాడలో 15 మెగా వాట్లు, తిరుపతిలో 12 మెగావాట్ల కెపాసిటీతో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని పట్టాభిరామ్ స్పష్టం చేసారు. మొత్తం ఈ ఆరు ప్లాంట్ల ద్వారా ప్రతి రోజూ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 7293 టన్నుల ఘన వ్యర్థాల నుంచి 119 మెగావాట్ల విద్యుత్ ను ఉత్పత్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసామని పట్టాభి రామ్ తెలిపారు. ఓపెన్ టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలతోనే ఒప్పందాలు జరిగాయని పట్టాభి రామ్ తెలిపారు. ఈ ప్లాంట్స్ ఏర్పాటుకి పెద్ద ఎత్తున ఖర్చు అవుతుందని అంతేకాకుండా ఈ ప్లాంట్స్ పూర్తి కావడానికి దాదాపు 18 నుంచి 24 నెలల సమయం పడుతుంది కాబట్టి ఈ మధ్య కాలంలో జనరేట్ అయ్యే చెత్తని ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసేందుకు గాను 70 వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ రాబోతున్నాయని పట్టాభి రామ్ తెలిపారు. రాష్ట్రంలో అర్బన్ నుంచి రోజుకి ఉత్పత్తి అయ్యే 7500 టన్నుల చెత్తతో పాటు రురల్ నుంచి ఉత్పత్తి అయ్యే 3500 టన్నుల చెత్తని ఎప్పటికప్పుడు ప్రాసెస్ చేసి చెత్త అనేది లేకుండా చేయడమే ప్రభుత్వం ముందున్న లక్ష్యమని త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్ గా మారుతుంది అనడం లో ఎలాంటి సందేహం లేదని పట్టాభి రామ్ తెలిపారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతోద్యోగులు, "జిందాల్","ఆంటోనీ లారా" ఏజెన్సీలకి సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై మాజీ ఏం ఎల్ సి తొండపు దశరథ జనార్ధన్ సమీక్ష

**వత్సవాయి, అక్టోబర్ 9, మేజర్ న్యూస్ :** వత్సవాయి మండల కేంద్రంలో రాజకీయ కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రత్యేకంగా స్పందిస్తూ, స్వయంగా మండల తహసీల్దారు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఏం ఎల్ సి జనార్ధన్ మాట్లాడుతూ మండలంలో భూ సంబంధిత సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్యేకంగా గత ప్రభుత్వ కాలంలో జరిగిన తప్పుడు తడకల వల్ల, రెవెన్యూ రికార్డుల్లో ఏర్పడిన మ్యూటేషన్ సమస్యలను పరిష్కరించాలనే ఆదేశాలు తహసీల్దార్ కి ఇచ్చారు. పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడటమే తన ధ్యేయమని, ప్రతి ఒక్క సమస్యపై తెలుగుదేశం పార్టీ ప్రజాపక్షంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.





## ఈ నెల 13-19 వరకు షాపింగ్ ఫెస్టివల్

### సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 13-19వ తేదీ వరకు విజయవాడలో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నామని.. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జేసీ ఇలక్కియ.. జాయింట్ కమిషనర్ (జీఎస్టీ) ఎస్.ప్రశాంత్ కుమార్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు చేకూరే ప్రయోజనాలపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. ఇందులో భాగంగా జీఎస్టీ తగ్గుదల ప్రభావమున్న వస్తువుల స్టాళ్లతో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. డీఆర్‌డీఏ, యూసీడీ ద్వారా కూడా కొన్ని స్టాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరైన వేదిక గుర్తింపు, స్టాళ్ల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాల కల్పన, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రణాళికాయుతంగా చేపట్టి కార్యక్రమం సజా వుగా జరిగేలా చూడాలని జేసీ ఇలక్కియ ఆదేశించారు. సమావేశంలో డీఈవో యూవీ సుబ్బారావు, జిల్లా పరిశ్రమల అధికారి పి.వెంకటరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల కోసం ఎల్వీపీఈఐలో ప్రత్యేక నేత్ర సంరక్షణ కార్యక్రమాలు








**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో వయో వృద్దుల నేత్ర సంరక్షణలో భాగంగా అత్యాధునిక నేత్ర వైద్య సేవలు అందిస్తున్నట్టు వృద్ధుల నేత్ర సంరక్షణ విభాగాధిపతి డాక్టర్ అవినాష్ పతేంగే తెలిపారు. అంతర్జాతీయ వృద్దుల దినోత్సం పురస్కరించుకుని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రాంగణంలో ఈనెల 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ తో పాటు తమ ఎల్వీపీఈఐ ఇతర క్యాంపస్లలో కూడా ఎల్డర్లీ ఐ కేర్ సెంటర్స్ ( ప్రత్యేక వృద్దుల నేత్ర సంరక్షా కేంద్రాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి వృద్ధాప్యంలో వచ్చే నేత్ర సమస్యల పట్ల అవగాహన కల్పించి చికిత్సలు అందిస్తాయన్నారు. ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సంప్రదాయ నేత్ర సంరక్షణను మించి ప్రపంచ ఆరోగ్య సంస్థ యొక్క ఇంటిగ్రేటెడ్ కేర్ ఫర్ ఓల్డర్ పీపుల్ (ఐసీఓపీఈ) అందిపుచ్చుకుని నేత్ర సంరక్షణలో సమగ్రతను సాధించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరి లో ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు ద్వారా ఐసీఓపీఈ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించిందన్నారు. సరళమైన నిర్మాణాత్మక పరికరాలను వినియోగించి ఆప్తాల్మిక్ నర్సింగ్ అసిస్టెంట్లు (ఓ ఎన్ ఏ లు) వృద్ధాప్యంలో కలిగే జ్ఞాపక శక్తి లోపాలు, పోషకాహార లోపం, వినికిడి లోపం, దృష్టి లోపం, నిరాశ వంటి ముందస్తు సమస్యలను గుర్తించి సకాలంలో సరైన చికిత్సను సూచించటం జరుగుతుందని చెప్పారు. ఈ కేంద్రాలలో ఫాల్ ప్రివెన్షన్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ లను ఏర్పాటు చేసి, సాధారణంగా స్నానాల గది, మెట్ల పైన జారి పడటం వలన సంభవించు గాయాలు గురించి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగిస్తుందన్నారు. వృద్దుల స్నానం కొరకు షవర్ కుర్చీలు హ్యాండ్ షవర్లు ఏర్పాటు, మెట్లు దిగటానికి రెండు వైపుల రెయిలింగ్ ఏర్పాటు, బాగా కనిపించటానికి ఎల్ ఈ డీ లైటింగ్, జారుటకు వీలులేని ఫ్లోరింగ్, వాకింగ్ స్టిక్స్ (చేతి కర్ర) వాడటం, వ్యాయామం చేయటం, క్రమం తప్పకుండా పరీక్షలు, ఫిజియోథెరపీ, నేత్ర వ్యాధుల పైన అవగాహన కలిగించే సదస్సులు నిర్వహించమని అన్నారు. ఎల్వీపీఈఐ యట్ ది హోమ్ సేవలను కూడ కదలలేని రోగులకు అందిస్తున్నట్టు తెలిపారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999